**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 8 జూలై, 2020.

**పాలిమర్స్ హైపవర్ కమిటీ సిఫార్సుల్ని అమలు చేయాలి.**

**- సిపియం డిమాండ్**

హైపవర్ కమిటీ నివేదకలోని అంశాలను స్వాగతిస్తున్నాం. నిర్లక్ష్యానికి, యాజమాన్యంపై చర్య తీసుకోవాలని అలాగే పరిశ్రమను జనావాసాలనుండి బయటకు తరలించాలని ప్రజలు కోరుతూ వచ్చారు. ఇప్పుడు హైపవర్ కమిటీ నివేదికతో యాజమాన్యాన్ని అరెస్టు చేసినా, శిక్ష నుండి తప్పించుకోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం, అలాగే పరిశ్రమను జనావాసాల నుండి తరలించి, బాధితులను, ఆదుకొనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

స్టైరన్ గ్యాస్ లీక్ దుర్ఘటన మూలంగా ఇటీవల చనిపోయిన వై.కనకరాజు, కె. సత్యన్నారాయణ, పి. వెంకాయమ్మలకు కూడా ఇతరులకు ఇంతకుముందు ఇచ్చినట్లు నష్టపరిహారం వెంటనే ఇవ్వాలి. 243 పాడి పశువుల రైతులకు విషవాయువు వల్ల నష్టం జరిగింది. కేవలం చనిపోయిన వాటికే నష్టపరిహారం చెల్లించారు. దాదాపు నెలరోజులు పాలు పారబోశారు. కొన్ని ఒట్టిపోయాయి. కనుక అన్ని పశువులకు నష్టపరిహారం చెల్లించాలి. అలాగే స్టైరిన్ గ్యాస్ వల్ల పంటలు, పండ్లతోటలు దెబ్బతిన్నాయి. దీనివల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి.

ప్రమాద తీవ్రతను బట్టి 5కిలో మీటర్ల పరిధిలో ఉన్న ప్రజలకు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించాలి.

కంపెనీలో పనిచేస్తున్న పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులకు సర్వీసు ఉన్నంతకాలం జీతాలు చెల్లించాలి.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి